ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 08.05.2025 సమయం:20.00 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచవ్యాప్తంగా జరిగిన ఉగ్రవాద దాడుల కు కేంద్రంగా బయటపడడంతో పాకిస్తాన్ కు ఉగ్రవాద కేంద్రం అని పేరు వచ్చిందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి అన్నారు.

2. మన దేశ ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లోని సైనిక స్థావరాలపై పాకిస్తాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసిందని కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు.

3. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత ప్రాంతల్లోని ఉగ్రవాద శిబిరాలను సాయుధ దళాలు ధ్వంసం చేసిన విధానం పట్ల దేశం గర్విస్తోందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

4. దేశ వాయువ్య, మధ్య ప్రాంతాలలో రాబోయే 4 నుండి 5 రోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ సూచించింది.

**MEA MoD BRIEFING SINDOOR**

ప్రపంచవ్యాప్తంగా జరిగిన వివిధ ఉగ్రవాద దాడుల కు కేంద్రంగా ఉన్నందుకు పాకిస్తాన్ కు ఉగ్రవాద కేంద్రం అని పేరు వచ్చిందని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి అన్నారు. ఈ సాయంత్రం న్యూఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ... పాకిస్తాన్ తీసుకునే తదుపరి దుష్ట చర్యల్లో , కొన్నింటిని మనం ఈనాడు చూస్తున్నామని, దానికి తగిన విధంగా స్పందించడం జరుగుతుందని అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి కి ప్రతీకారంగా మన దేశం స్పందించిందని ఆయన అన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో

చర్చలు జరుగుతున్నప్పుడు, ది రెసిస్టెన్స్ ఫ్రంట్ ( TRF) పాత్రను పాకిస్తాన్ వ్యతిరేకించిందని మిస్రి అన్నారు. ఒసామా బిన్ లాడెన్ పాకిస్తాన్ లో దొరకడంతో, ప్రపంచ ఉగ్రవాదానికి ఆ దేశం కేంద్రంగా ఉందని బయటపడిందని అన్నారు. లష్కే ఇ తోయిబా, జైష్ ఇ మహ్మద్ వంటి అనేక ఉగ్ర సంస్థలు ఐక్యరాజ్యసమితి నిషేధిత జాబితాలో ఉన్నాయని, వీటికి పాకిస్తాన్ ఆశ్రయం ఇస్తోందని మిస్రీ చెప్పారు . గత కొన్ని రోజులుగా , పాకిస్తాన్ రక్షణ మంత్రి , మాజీ విదేశాంగ మంత్రి ఈ ఉగ్రవాద గ్రూపులతో తమ కు సంబంధాలు ఉన్నాయని అంగీకరించారని మిస్రి తెలిపారు. ఇలా ఉండగా, అంతకుముందు భారత ఉత్తర, పశ్చిమ ప్రాంతాల్లోని అనేక సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని పాకిస్తాన్ డ్రోన్లు, క్షిపణులతో దాడి చేసిందని కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. ఈ దాడులు అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తల, నల్, జలంధర్, లూధియానా, అధంపూర్, భటిండా, చండీగఢ్, ఫలౌడి, ఉత్తర్‌లై, భుజ్ లపై జరిగాయి. కాగా, ఈ దాడులను మన దేశ రక్షణ వ్యవస్థలు గట్టిగా తిప్పికొట్టాయని వారు చెప్పారు. జమ్మూ కాశ్మీర్‌లోని కుప్వారా , బారాముల్లా, ఉరి, పూంచ్, మెంధార్, రాజౌరి ప్రాంతాలలో నియంత్రణ రేఖ వెంబడి మోర్టార్‌లు , భారీ క్యాలిబర్ ఫిరంగి గుళ్లను ఉపయోగించి పాకిస్తాన్ తీవ్రంగా కాల్పులు జరిపిందని కల్నల్ ఖురేషి , వింగ్ కమాండర్ సింగ్ వివరించారు. పాకిస్తాన్ కాల్పుల్లో ముగ్గురు మహిళలు , ఐదుగురు పిల్లలు సహా 16 మంది ప్రాణాలు కోల్పోయారు. పాకిస్తాన్ నుండి మోర్టార్ , ఆర్టిలరీ కాల్పుల కు మన దేశం స్పందించి అడ్డుకట్ట వేసిందని చెప్పారు.

**NSD**

**PM HIGH-LEVEL MEETING**

ఇటీవలి జాతీయ భద్రత పరిణామాల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన కొత్త ఢిల్లీలో ఈరోజు వివిధ మంత్రిత్వ శాఖలు, డిపార్ట్ మెంట్ల కార్యదర్శులతో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాతీయ సంసిద్ధత, అంతర్ మంత్రిత్వ శాఖ సమన్వయంపై సమీక్షించారు. కార్యాచరణ కొనసాగింపు కోసం మంత్రిత్వ శాఖలు, ఇతర

ఏజెన్సీల మధ్య నిరంతరాయ సమన్వయం సాగాలని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొవడంలో మంత్రిత్వ శాఖల ప్రణాళికలు, సంసిద్ధతను కూడా నరేంద్రమోదీ సమీక్షించారు.

**NSD**

**RAJNATH SINDOOR:**

ఆపరేషన్ సిందూర్‌లో భారత సాయుధ దళాలు అధిక నాణ్యత గల పరికరాలను ఉపయోగించాయని, దీని ఫలితంగా పాకిస్తాన్ , పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో పెద్ద సంఖ్యలో ఉగ్రవాదులు హతమయ్యారని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు . పాకిస్తాన్, పిఓకెలోని ఉగ్రవాద శిబిరాలను సాయుధ దళాలు ధ్వంసం చేసిన విధానం పట్ల దేశం గర్విస్తోందని రక్షణ మంత్రి అన్నారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన జాతీయ నాణ్యత సదస్సులో రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ, దేశ సాయుధ దళాల ధైర్యం, శౌర్యాన్ని శ్లాఘించారు.

**సౌండ్ బైట్ .. రాజ్ నాథ్ సింగ్**

**NSD**

**JAISHANKAR-IRAN FM**

పాకిస్తాన్ పై సైనిక చర్యను మరింత తీవ్రతరం చేయడం తమ ఉద్దేశ్యం కాదని , అటువైపు నుంచి సైనిక దాడులు జరిగితే , దానికి ప్రతిస్పందన ఉంటుందని మన దేశం ఈరోజు స్పష్టం చేసింది. న్యూఢిల్లీలో ఈరోజు జరిగిన భారత్-ఇరాన్ 20వ జాయింట్ కమిషన్ సమావేశం లో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పష్టం చేశారు. ఆయన ఈ సదస్సులో ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరఘ్చితో కలిసి సహ అధ్యక్షత వహించారు. పహల్గామ్ దాడి దరిమిలా భారతదేశం సరిహద్దు ఆవలి ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడి చేయ వలసి వచ్చిందని డాక్టర్ జై శంకర్ అన్నారు.

**NSD**

**PM-BRAZIL PREZ**

బ్రెజిల్ అధ్యక్షు డు లూలా డి సిల్వా ఈరోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో మాట్లాడి , పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశా నికి మద్దతు, సంఘీభావం తెలిపారు. అధ్యక్షుడు లూలా సంతాప సందేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. భారత్-బ్రెజిల్ ద్వైపాక్షిక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడానికి కట్టుబడి ఉన్నామని ఇరువురు నాయకులు పునరుద్ఘాటించారు. ఈ సంవత్సరం బ్రిక్స్ అధ్యక్ష పదవిని బ్రెజిల్ విజయవంతంగా నిర్వహించాలని ప్రధానమంత్రి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

**NSD**

**OTT PLATFORMS**

పాకిస్తాన్ మూలాలు కలిగిన వెబ్-సిరీస్ , సినిమాలు, ఇతర కంటెంట్‌లను తక్షణమే నిలిపివేయాలని ప్రభుత్వం OTT, మీడియా స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌ల ను ఆదేశించింది. ఈ మేరకు మన దేశంలో ఆ ప్లాట్ పామ్ ల కోసం పనిచేస్తున్న సంస్థలకు స్పష్టం చేసింది . పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో జాతీయ భద్రత దృష్ట్యా కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఈరోజు వారికి ఈ హెచ్చరికను జారీ చేసింది . పాకిస్తాన్ వెబ్-సిరీస్ , సినిమాలు, పాటలు, పాడ్‌కాస్ట్‌లు, ఇతర స్ట్రీమింగ్ మీడియా కంటెంట్‌ను ప్రసారం చేయడాన్ని నిలిపివేయాలని మంత్రిత్వ శాఖ వారిని ఆదేశించింది.

**NSD**

**IMD – RAINFALL**

దేశ వాయువ్య, మధ్య ప్రాంతాలలో రాబోయే 4 నుండి 5 రోజులు వర్షాలు కొనసాగే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ సూచించింది. జమ్మూ , కాశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్,

రాజస్థాన్‌లలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాబోయే ఐదు రోజుల్లో ఈశాన్య ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది . ఈ నెల 13వ తేదీ నాటికి దక్షిణ అండమాన్ సముద్రం , ఆగ్నేయ బంగాళాఖాతం , నికోబార్ దీవులలోకి నైరుతి రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

**ర్యాలీ:**

హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ప్రారంభం అయిన సంఘీభావ ర్యాలీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా నిర్వహించిన ఈ ర్యాలీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు, అధికారులు, విశ్రాంత సైనికాధికారులు, కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

---MSL

**KAH EP-I 08.05.2025**

**MEA MoD BRIEFING SINDOOR**

Foreign Secretary Vikram Misri today said that Pakistan's reputation as centre of global terrorism is rooted in various terrorist attacks across the globe. Briefing media in New Delhi this evening, Mr Misri said, any further action by Pakistan, some of which we are seeing today, is nothing but escalation by Pakistan once again, and will be responded to and is being responded to appropriately. He said, attack of Pahalgam terror attack is the original escalation to which India has responded. Mr Misri said, when talks were going on about the Pahalgam at the UN Security Council, Pakistan opposed the role of The Resistance Front (TRF) and it was done after TRF claimed the responsibility of the attack not once, but twice. Pointing that Osama Bin Laden was found in the country, he said, Pakistan has the reputation as the epicenter of global terrorism. He said, Pakistan is home to a large number of UN listed terror groups like Lashkae e Taiba, Jaish e Mohammed. Mr Misri said, in the last few days, the Defence minister and former foreign minister of the neighbouring country accepted their

involvement with such terror groups. He also shown a picture of the state funerals given to terrorists killed in Operation Sindoor. The Foreign Secretary said, yesterday Pakistan launched a targeted attack on the Sikh community of Jammu and Kashmir hitting a gurdwara in Poonch and hitting the Sikh community members, who came under attack. On Indus Waters Treaty, Mr Misri said, Pakistan was deliberately creating roadblocks over the years.

Colonel Sofia Qureshi and Wing Commander Vyomika Singh said, Pakistan attempted to engage several military targets in northern and western India using drones and missiles. These locations included Avantipura, Srinagar, Jammu, Pathankot, Amritsar, Kapurthala, Nal, Jalandhar, Ludhiana, Adhampur, Bhatinda, Chandigarh, Falaudi, Uttarlai, and Bhuj. They said, these attempts were neutralized by the integrated counter-unmanned aerial system and other air defense systems. Colonel Qureshi and Wing Commander Singh said, Pakistan has increased the intensity of its unprovoked firing across the Line of Control using Mortars and heavy calibre Artillery in areas in Kupwara, Baramulla, Uri, Poonch, Mendhar and Rajouri sectors in Jammu and Kashmir. 16 innocent lives have been lost, including three women and five children, due to Pakistani firing. They said, India was compelled to respond to bring Mortar and Artillery fire from Pakistan to a halt. They said, Indian Armed Forces reiterate their commitment to non-escalation, provided it is respected by the Pakistani military.

**<><>SUPARNA/PHONE/ANUPAM/1825**

**PM HIGH-LEVEL MEETING**

Prime Minister Narendra Modi today chaired a high-level meeting with Secretaries of various Ministries and Departments of the Government to review national preparedness and inter-ministerial coordination in light of recent developments concerning national security. During the meeting, Mr Modi stressed the need for seamless coordination among Ministries and agencies to uphold operational continuity and institutional resilience. He also reviewed the planning and preparation by ministries to deal with the current situation.

<><><>

**RAJNATH SINDOOR:**

Indian Armed Forces have used high-quality equipment in Operation Sindoor which resulted in killing of a large number of terrorists in Pakistan and Pak occupied Jammu and Kashmir. Defence Minister Rajnath Singh

said, the way the armed forces destroyed terror camps in Pakistan and PoK is a matter of pride for the country. Speaking at the National Quality Conclave in New Delhi today, Mr Singh congratulated the country's armed forces for their action, courage and valour they displayed.

**[(null) - 1800-RAJNATH SINGH - PRESICION - ]**

<><><>

**JAISHANKAR-IRAN FM**

India today reiterated that its intention is not to escalate the situation with Pakistan, but if there are military attacks, it will be met with a very firm response. This was stated by External Affairs Minister S Jaishankar while co-chairing the India-Iran 20th Joint Commission Meeting along with his Iranian counterpart Seyed Abbas Araghchi in New Delhi. Dr. Jaishankar said, Pahalgam attack compelled India to respond by striking at cross-border terrorist infrastructure and the response was targeted and measured.

**[(null) - 2100 - S JAISHANKAR - TARGET - ]**

**OTT PLATFORMS**

Government has asked OTT and media streaming platforms as well as intermediaries operating in India to discontinue the web-series, films and other contents having its origins in Pakistan with immediate effect. The Information and Broadcasting Ministry today issued an advisory to them citing the interest of national security in view of Pahalgam terror attack. The Ministry advised them to stop the streaming of Pakistani web-series, films, songs, podcasts and other streaming media content.

**KAH EP-I 08.05.2025**

**PM-BRAZIL PREZ**

President of Brazil Lula de Silva spoke to Prime Minister Narendra Modi today and conveyed condolences at the loss of lives in the terrorist attack in Pahalgam, India. He expressed support and solidarity with India in its fight against terrorism. Mr Modi thanked President Lula for his condolences. The two leaders reiterated their commitment to strengthen India-Brazil bilateral strategic partnership. The Prime Minister conveyed his best wishes for Brazil’s successful Presidency of BRICS this year.

**<><>ANUPAM/1745**

**KAH EP-I 08.05.2025**

**IMD - RAINFALL**

India Meteorological Department has forecast that rainfall is likely to

continue over Northwest and central India for next 4 to 5 days. Light to moderate rainfall is likely over Jammu, Kashmir, Ladakh, Himachal Pradesh, Uttarakhand, Punjab, Haryana, Delhi, Uttar Pradesh, Madhya Pradesh, West Bengal, Chhattisgarh and Rajasthan. IMD also predicted heavy rainfall accompanied with thunderstorms and lightning is likely over Northeast India during the next five days. The weather department said that Southwest Monsoon is very likely to advance into the South Andaman Sea, some parts of Southeast Bay of Bengal and Nicobar Islands around 13th of this month.

**<><><>DIPENDRA/1805**